సిద్దిపేట | మంగళవారం | 28-10-2025 | సంపుటి: 3 | సంచిక: 150 | పేజీలు: 8 | వెల:రూ.2/- https:yaadharthavaadhi.in ఎడిటర్: బింగి సత్తయ్య
CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMBAD, MAHBOOBNAGAR, KARNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAMUNDRY, VIZAG

# రైతులకు నష్టం వాటిల్లో వద్దు

## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగాలి




4

## హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

- దశాబ్దాల సమస్యకు వెంటనే పరిష్కారం
- హైడ్రాకు వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం

దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపుతోందంటూ పలువురు తమ పనితీరును ప్రశంసిస్తున్నారని హైడ్రా స్పష్టం చేసింది. కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడంలేదని.. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారని తెలిపింది.

5

- తుపాన్ ప్రభావంపై ప్రభుత్వం అలర్ట్..
- మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : మొంథా తుపానుతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం దని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్క జొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు నష్టం జరగకుండా, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సోమవారం సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో

## డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించాలి

- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపీఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ముర్ము



3

## రష్యా విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి




3

- ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కో విధానం
- కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్

## పథకాలపై నివేదిక ఇవ్వండి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు


## వంటల కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలి



కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

4

## దూసుకొస్తున్న మొంథాతుఫాన్



- సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్
- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు
- మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

3

## బాలికల బాత్‌రూంలో కెమెరాలు



- ప్రభుత్వ పాఠశాలలో కెమెరా అమర్చిన అటెండర్
- మధురానగర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు ధర్నా
- ఘటనపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికల వాష్‌రూమ్‌లో అటెండర్ యాకూబ్ పాషా గోప్యంగా కెమెరా అమర్చి వీడియోలు చిత్రీకరించినట్లు బాలికలు గుర్తించారు.

## డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన



3

- ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం

## వైకుంఠ ద్వారదర్శనం రెండు రోజులకు కుదింపు ఎలా



3

ఆనాడు ఆమోదించిన ఆగమ పండితులు ఒత్తిడికి తలొగ్గారా

మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకరరెడ్డి

టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి తప్పుబట్టారు.




## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు.

3

## రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు



- హరీష్ రావుకు మంత్రి పొన్నం సమాధానం

3

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యత



3

- తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

కెసిఆర్‌పై అనహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ నహించలేక బిఆర్‌ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి నంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్‌ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఏపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచలన నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చు కున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని

ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పీసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్‌ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోయింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

చేశారు.సోమవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ పోర్టల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. స్థానిక మేరా యువభారత్ కరీంనగర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గదర్శకత్వం వహించారనీ, ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందువరుసలో నిలవాలనీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన పాత్రను పోషించారని బండి సంజయ్ కుమార్ ముఖ్యంగా ప్రస్తావించారు. ఆయన దార్శనికతతో, దృఢసంకల్పంతో శ్రీనివాస్ కన్వీనర్ పాదయాత్ర కరీంనగర్ జిల్లా శ్రీనివాస్ కన్వీనర్ పాదయాత్ర రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్, డాక్టర్ కే తిరుపతి ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శాతవాహన యూనివర్సిటీ, వి శ్రీనివాస్ గౌడ్ డి వై ఎస్ ఓ కరీంనగర్, తదితరులు యువజన సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్‌లో భాగంగా తెలంగాణ అంతటా యువతను భాగస్వాములను చేస్తూ రాబోయే రెండు నెలల్లో పాదయాత్రలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని లక్ష్యంగా, భారత్‌ను సమైక్యపరచడంలో సర్దార్ పటేల్ అందించిన సుదీర్ఘ వారసత్వాన్ని గౌరవించుకొంటూ, యు-వజనుల్లో ఏకత, దేశభక్తి, పౌర బాధ్యత భావనలను నింపాలన్నదే ఈ కార్యక్రమం సంకల్పంగా ఉందని అన్నారు. దేశ నిర్మాణంలో



ప్రజలను భాగస్వాములను చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత నుంచి ప్రేరణను పొంది, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్' సహకారంతో 'వికసిత్ భారత్ పాదయాత్రల'ను ఏర్పాటు చేస్తోంది. ఈ యాత్రలను దేశాభిమానాన్ని పెంచడానికీ, ఏకతను బలపరచడానికీ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికీ దేశం నలుమూలలా నిర్వహిస్తున్నారు. ఈ దార్శనికతలో ఓ విడదీయరాని భాగమే సర్దార్ 150 యూనిటీ మార్చ్‌లు. ఇవి 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' ఆదర్శ భావనలను యువజనులు తమ దైనందిన జీవనంలో పాటించేలా వారిలో ప్రేరణను కలిగిస్తాయి. ఈ ప్రచారోద్యమాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా ఈ నెల 6న మొదలుపెట్టారు. దీనిలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో రీల్ పోటీలు, వ్యాస రచన పోటీలతో పాటు సర్దార్ 150 యువ నాయకుల కార్యక్రమం, 15 ఏళ్ల మొదలు 29 ఏళ్ల వయస్సు వారికి క్విజ్ పోటీ వంటి కార్యక్రమాలు చేపడతారు.. మొదటి దశలో ఈ నెల 31 నుంచి నవంబరు 25వ తేదీ వరకు జిల్లా స్థాయి పాదయాత్రలు చేపడుతారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోనూ వరుసగా మూడు రోజుల పాటు వీటిని నిర్వహిస్తారు. దేశంలో అన్ని జిల్లాల్లో ప్రతి రోజూ 8 నుంచి 10 కి.మీ. మేర పాదయాత్ర ఉంటుందని అన్నారు.

# విద్యార్థుల కోసం పోలీస్ ఓపెన్ హౌస్

- విద్యార్థుల కోసం పోలీస్ ఓపెన్ హౌస్
- పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన
- విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన



రామగుండం, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ల వలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, దయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ , ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు.జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ




పెద్దపల్లి, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని



బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్

నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

### త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో నిర్వహణ
### కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

**న్యూఢిల్లీ, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితా లలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిష నర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాల ను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటి లో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం




2002-2004 మధ్య చేపట్టామని చెప్పా రు. ఈ క్రమంలో ఇటీవల బీహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవుతుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్టాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

## సీఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్

**అమరావతి, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్టం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతి గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం



కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## అధికారిక గృహాల మరమ్మత్తులు

**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుకు అనుమతినిచ్చింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్/బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# వైకుంఠ ద్వారదర్శనం రెండు రోజులకు కుదింపు ఎలా

**తిరుపతి, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనాన్ని రెండు రోజులకే పరిమితం చేస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి తప్పుబట్టారు. గత వైఎస్సార్‌సీపీ హయాంలో వైకుంఠ ఏకాదశి దర్శనాన్ని 26 మంది పీఠాధిపతుల ఆగమ సలహాల మేరకు 10 రోజుల దర్శనం ఏర్పాటు చేస్తే ఇప్పుడు దాన్ని రెండు రోజులకే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. ఆ రోజు పీఠాధిపతులు ఇచ్చిన సూచనలు ఇప్పుడు తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. మొత్తం 32 మంది ప్రముఖులతో చర్చించిన తర్వాతనే వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం 10 రోజులపాటు ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. 2020లో జగన్ సీఎంగా ఉండగా పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి పదిరోజులు దర్శనం అందుబాటులోకి తీసుకువచ్చాం అన్నారు. కృష్ణమూర్తి వైద్యనాథన్ అప్పుడు బోర్డు సభ్యులు ఆనాడు ఉన్నారు, ఇప్పుడు కూడా ఉన్నారు. శృంగేరీ మఠం, అండవాన్ పన్ మఠం, త్రిదండి ,ఉత్తరాది, వ్యాసారాజ మఠం, పేజావర్ మఠం, అహోబిల మఠం పీఠాధిపతులు సూచనలు సలహాలు తీసుకునే ఈ నిర్ణయం ఆనాడు



తీసుకున్నాం. ద్రావిడ సంప్రదాయం అంటూ కొత్తపల్లవి అందుకున్నారు. 12 మంది ఆళ్వారులు స్వామి వారిని కీర్తి, నారాయణ దివ్య ప్రబంధంగా ఇప్పటికీ నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ. ద్రావిడ సంప్రదాయం కొనసాగించవద్దు అని వితండ వాదం చేస్తున్నారు ప్రస్తుత టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గత ఏడాది 6మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు, మీ పరిపాలన లోపం వల్ల జరిగింది. తిరుమలలో 10 సార్లు, 12 సార్లు ఏడాదికి జరిగేవి, కాలానికి అనుగుణంగా పూర్వ కాలం నిర్ణయాల్లో మార్పులు వచ్చాయి. మీ నిర్ణయం వల్ల 10 లక్షల మందికి వైకుంఠ ఏకాదశి దర్శనం దూరం చేస్తున్నారు. మీ ఒత్తిడి వల్లే ఆగమ శాస్త్ర సలహాదారులు తలొగ్గారు, రెండు రోజులకు తగ్గించాలనే ఆలోచన మానుకోవాలి. స్థానికులకు దైవ దర్శనం దూరం చేయాలని చూస్తున్నారు, నాలుగేళ్లు పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి ద్వారా దర్శనం లక్షలాది మందికి మేము సమర్థవంతంగా నిర్వహించాము. శ్రీరంగం తరువాత తిరుమల లో పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి దర్శనం అందుబాటులోకి తీసుకు వచ్చాం. ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు అప్పుడు ఉన్న ఈవోనే ఇప్పుడు ప్రస్తుతం ఉన్నారు. శ్రీరంగం ద్రావిడ సంస్కృతి అంటూ తెరపైకి తీసుకు వస్తున్నారు. రెండు రోజులకే కుదించాలని చేస్తున్న కుట్ర మానుకోవాలి. రెండు రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం 110 కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్లే అని భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు.

ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమునా విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉంది, కాలుష్యం లేదని, ఒఖఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీఏ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

## డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ,యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై



సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లోకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

## రష్యా విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి



మొదటి పేజీ తరువాయి

కౌలాలంపూర్,అక్టోబర్27: రష్యా చమురు విషయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తప్పుబట్టారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కో దేశం పట్ల ఒక్కో విధంగా వ్యవహరిస్తుండడాన్ని తప్పుబట్టారు. 'సెలక్టివ్'గా నిబంధనలు వర్తింపజేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. నీతులు చెప్పేవారు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారంటూ ఆసియాన్ సదస్సులో ఆయన వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ట్రంప్ సర్కారు 25 శాతం సుంకం విధిస్తున్న సంగతి తెలిసిందే. చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. అదే సమయంలో ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆసియాన్ సదస్సులో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోతో భేటీ అనంతరం జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు సరఫరా గొలుసులు క్షీణిస్తున్నాయని, మరోవైపు ఇంధన మార్కెట్లు కుచించుకుపోతున్నాయని జైశంకర్ అన్నారు. మరోవైపు టెక్నాలజీ, సహజ వనరుల కోసం పోటీ వంటి కఠిన సమయాన్ని ప్రపంచం చూస్తోందని పేర్కొన్నారు. మార్కెట్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితుల కారణంగా ఇంధన వాణిజ్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో కొందరికి మాత్రమే నిబంధనలు వర్తింపజేయడం, ఇతరులకు నీతులు చెప్పేవారు వాటిని పాటించడం లేదంటూ పరోక్షంగా ట్రంప్ సర్కారుకు జైశంకర్ చురకలటించారు. అంతకుముందు మార్క్ రూబియోతో సమావేశమైన ఆయన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.

## రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునే బాధ్యత తమదని చెప్పారు. కేబినెట్ పై హరీశ్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. డైవర్షన్ పాలిటిక్స్ ను హరీష్ రావు బంద్ చేయాలని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్ ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని.. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తారని బీఆర్ఎస్ మాజీమంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 12000 ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలను ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మైనార్టీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం 4 వేల కోట్ల బడ్జెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనార్టీ నేతల సమావేశంలో ఆయన రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇ చ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం



చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

# పంటల కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలి

**కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి**

**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రైస్ సపోర్టు స్కీమ్ ఎంద పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెసర, మినుము పంటలను వందశాతం వరకు, సోయాబీన్‌ను 50శాతం వరకు ఎంఎస్పీ కింద కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు మంత్రి తుమ్మల. మొక్కజొన్న, జొన్న పంటలను కూడా ప్రైస్ సపోర్టు స్కీమ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.

**ధాన్యంపై కీలక ఆదేశాలు..**

మరోవైపు... ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. రోడ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద నేలపై ధాన్యం ఉంచవద్దని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లులకు తీసుకురావడానికి ముందు పత్తిలో తేమశాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని చెప్పుకొచ్చారు. మార్కెట్ యార్డు, జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతం చెక్ చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమశాతం ఎక్కువ ఉన్నా పత్తి పంట కొనాలని కేంద్ర ప్రభుత్వంపై తాము ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆదివారం లేఖ రాశామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ట మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు పత్తి రైతులు తేమ శాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు

# రైతులకు ఎలాంటి నష్టం జరగొద్దు

మొదటి పేజీ తరువాయి

ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో సోమవారం పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

**పథకాలపై నివేదిక ఇవ్వండి..**



ప్రజా ప్రభుత్వం వచ్చి డిసెంబర్ నాటికి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా.. ఈ కాలంలో వివిధ శాఖల పరిధిలో అమలు చేసిన పథకాలు, మేనిఫెస్టోలో పెట్టి ఇంకా అమలు కాని స్కీములపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఆలస్యమవుతున్న హామీల జాబితాను కూడా తయారు చేయాలని చెప్పారు. అంతేకాకుండా, ఆ పెండింగ్‌లో ఉన్న హామీలను భవిష్యత్తులో అమలు చేయాలంటే ప్రభుత్వ ఖజానాపై పడే అదనపు ఆర్థిక భారం ఎంత? వాటిని అమలు చేస్తే అయ్యే మొత్తం ఖర్చు ఎంత? ఆ ఖర్చు కోసం ప్రస్తుతానికి అందుబాటులో నిధులు ఏ మేరకు ఉన్నాయి? నిధుల కొరత ఉంటే.. ప్రత్యామ్నాయంగా నిధులను ఎలా సమకూర్చుకోవాలి అనే దానిపై ఆర్థిక శాఖతో కలిసి ఒక పటిష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం రెండేండ్ల పాలన పూర్తి చేసుకుంటున్న తరుణంలో.. క్షేత్రస్థాయిలో సంక్షేమ ఫలాల పంపిణీ తీరును సమీక్షించడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సమగ్ర నివేదికను ఆధారం చేసుకోవాలని సీఎం భావిస్తున్నట్లు సెక్రటేరియట్ వర్గాలు చెప్తున్నాయి.

## తుపాన్ ప్రభావంపై ప్రభుత్వం అలర్ట్..

**మంత్రి ఉత్తమ్ కీలక సమీక్ష..**

**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** మొంథా తుఫాన్ ప్రభావం పై తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సీఎం ఆదేశాల మేరకు సచివాలయంలో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంపై తుపాన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందనే విషయం గు రించి చర్చించారు. అలాగే తుఫాన్ ప్రభావం కారణం గా ధాన్యం కొనుగోళ్లకు ఆటంకం లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. టార్పాలిన్‌లను వినియోగించి ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. వీటిల్లో ఇప్పటికే 4,428 కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. మిగిలినవి త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 22, 433 మంది రైతుల నుంచి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ దాదాపు రూ. 431.09 కోట్లు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియలో ఎవరిపైనైనా అవినీతి ఆరోపణలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నష్టం జరిగితే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.



# ప్రభుత్వ పాఠశాల బాత్‌రూంలో కెమెరా

**బాలికల బాత్‌రూంలో కెమెరా అమర్చిన అటెండర్**

**ఘటనపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్**

**గంగాధర, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికల వాష్‌రూమ్‌లో అటెండర్ యాకూబ్ పాషా గోప్యంగా కెమెరా అమర్చి వీడియోలు చిత్రీకరించినట్లు బాలికలు గుర్తించారు. వాష్‌రూమ్‌లో కెమెరా అనుమానాస్పదంగా మెరుస్తుడడంతో గమనించిన కొందరు బాలికలు, తమ తల్లిదండ్రులకు చెప్పారు. పాఠశాలహెడ్మాస్టర్ పై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం వెలుగులోకి రావడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ, సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి, వాష్ రూమ్ నుంచి కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. "కొంతమంది పిల్లలు అటెండర్ వలన ఇబ్బంది పడుతున్నారని చెప్తున్నారు. పిల్లలు ఆ ఇబ్బందికి సంబంధించిన నివేదికను తయారు చేసుకున్నారు. ఆ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు ఇస్తారు. ఆ రిపోర్ట్ ప్రకారం ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటారు." అని గంగాధర ఎంఈఓ ప్రభాకర్ రావు తెలిపారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, స్నేహిత, షీ టీమ్ ద్వారా ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న అమ్మాయిలందరికీ కౌన్సెలింగ్ ఇస్తున్నారని చెప్పారు. ఏదైనా ఇబ్బంది పడితే చెప్పడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని, జిల్లా కలెక్టర్ వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. షీ కేంద్రం వారు కూడా తమ నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు సమర్పిస్తారు. ఉన్నతాధికారులు చెప్పిన విధంగా తాము నడుచుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల అటెండర్ యాకూబ్ పాషా, విద్యార్థినుల ఫొటోలు తీసి అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నాడని ఆరోపిస్తూ బీజేపీ శ్రేణులు మధురానగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించాయి. నిందితుడిని, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గంటసేపు రోడ్డుపై బైఠాయించారు. దీంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.


**ఏసీపీతో మాట్లాడిన బండి సంజయ్**

పాఠశాల అటెండర్ యాకుబ్ భాష నిర్వాకంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. టాయిలెట్లలో కెమెరాలు పెట్టి లైంగిక వేధింపులకు పాల్పడ్డ వైనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండర్ వేధింపులు భరించలేక తల్లిదండ్రులకు విద్యార్థులకు చెప్పి బోరున విలపించారన్నారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఏసీపీతో బండి సంజయ్ మాట్లాడారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితుడి వద్దనున్న వీడియోలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఆందోళనలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

**దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు • త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం**

**నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడి**



**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీప్‌ఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టును సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# నేడు రైతు నేస్తం కార్యక్రమం

**హైదరాబాద్, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో ఆయా ప్రాంతాల రైతులు పాల్గొనాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. ఈ మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్క్ఫెడ్, కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు. ఇతర వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించగలరని సూచించారు.

# మల్లం రాజు వర్ధంతిలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**గజ్వేల్,యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 :** కోల్గూర్ మాజీ సర్పంచ్ మల్లం రాజు మొదటి వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మల్లం రాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మల్లం రాజు కొలుగూరు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు రాజకీయాలలో తనదైన ముద్రవేశారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ మల్లం సుమతి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ ములుగు మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ బిజెపి జిల్లా సెక్రెటరీ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వద్దతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర



ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులో రిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టీ 1, ఎస్సీ 6, గౌడ కులానికి సంబంధించి 9 మొత్తం 16 షాపులు కేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అర్జీలను అందజేస్తారని ఆ అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 168 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

## ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ భీమ్ సింగ్

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి చివరి వారంలో జరుగుతాయని ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ భీమ్ సింగ్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లాలోని వివిధ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా నెమికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులు అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని అన్ని కళాశాలలను పరిశీలిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని కళాశాలలను కూడా తనిఖీ చేసి విద్యార్థులకు తగు సూచనలు చేస్తూ పరీక్షలకు సిద్ధం చేసే విధంగా అధ్యాపకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ఏడాది నిర్వహించిన విధంగానే 90 రోజుల ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు నవంబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రత్యేకంగా విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకుంటామన్నారు. జనవరిలో పునర్ చరణ తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను సిద్ధం చేస్తామన్నారు. ఇప్పటి వరకు ప్రయోగ పరీక్షలకు సంబంధించిన విషయాలను పరిశీలించి ప్రతి కళాశాలకు ల్యాబ్



ఎక్విప్మెంట్ కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు ఫిబ్రవరిలో ప్రయోగ పరీక్షలు మొదటి వారంలో ప్రారంభమై మూడో వారం చివరి వరకు పూర్తవుతాయని అదే విధంగా చివరి వారంలో వార్షిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గత ఏడాది విద్యార్థులను కళాశాలలో చేర్చుకునేందుకు నిర్వహించినట్లుగానే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ కళాశాల నుంచి అధ్యాపకులను పరిసర గ్రామాలలోని ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలను సేకరిస్తారన్నారు వారితో మమేకమై పాఠ్యాంశ బోధనలోను ముందుంటారని పేర్కొన్నారు విద్యార్థులను మార్చి నుంచే ప్రభుత్వ కళాశాలలో చేర్చుకునే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ ఏడాది లక్ష వరకు రాష్ట్రంలో అడ్మిషన్లు వచ్చాయని వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధానాచార్యులు కూడా అధ్యాపకుల పట్ల శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని కోరారు విద్యార్థులు చదువుకున్నప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థుల కోసం అధ్యాపకులు చేయాలని వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులంతా పేద విద్యార్థులేనని వారికోసం ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించేందుకు ప్రయోగాత్మకంగా ఉమ్మడి జిల్లాలోని అన్ని కళాశాలలను ఎంపిక చేసామన్నారు. త్వరలో డిజిటల్ బోర్డులు మిషనరీ సామాగ్రి సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మారం హరిప్రసాద్, అధ్యాపకులు జి. వెంకటేశ్వర్లు, దశరథ, అశోక్, నాగార్జున, లక్ష్మయ్య, లింగయ్య సైదాచారి, లైబ్రేరియన్ గురువారెడ్డి, అమల, శ్రావణి, అతిథి అధ్యాపకులు మమత సునీత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత



జగిత్యాల, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో తో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి , శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యంతో నాకు సంబంధం లేదు

## బాబు, లోకేశ్‌లు కలిసి పన్ని కుట్ర ఇది

## కనకదుర్గమ్మ సన్నిధిలో జోగిరమేశ్ సత్యప్రమాణం

## వారిద్దరూ వచ్చి ప్రమాణం చేయాలని డిమాండ్



విజయవాడ,అక్టోబర్27(ఆర్ఎన్ఎ):కల్తీ మద్యం కేసులో తన ప్రమేయం లేదని విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రమాణం చేశారు. ఈరోజు కుటుంబ సభ్యులతో కలిసి గుడికి వచ్చిన ఆయన.. కనకదుర్గమ్మ అమ్మవారి ఎదుట సత్యప్రమాణం చేశారు. ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద చేతిలో దివ్వెను వెలిగించుకున్న జోగి రమేశ్.. కల్తీ మద్యం కేసులో తనకే సంబంధం లేదన్నారు. మద్యం కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, తన మనసు బాధ కలిగించారన్నారు. 'జోగి రమేష్ అనే నేను.. తప్పు చేయలేదు, తప్పు చెయ్యను' అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని జోగి రమేశ్ డిమాండ్ చేశారు. 'కొండపై కనకదుర్గమ్మ, కొంద కృష్ణమ్మ సాక్షిగా చెప్తున్నా.. నిబద్ధతతో నిజాయితీతో నిండు మనస్సుతో చెప్తున్నా.. కల్తీ మద్యం పేరుతో నా హృదయం గాయపరిచారు, నా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. జోగి రమేష్ అనే నేను.. తప్పు చేయలేదు, తప్పు చెయ్యను. అమ్మవారి సాక్షిగా చెప్తున్నా.. నా వ్యక్తిత్వాన్ని కించపరిచిన వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నా. ఏడు కొండలు సాక్షిగా, ఇంద్రకీలాద్రి సాక్షిగా ప్రమాణం చేసేందుకు రావాలని సీఎం కుటుంబ సభ్యులను అడిగాను. నేను తప్పు చేయలేదని నార్కో ఎనాలిసిస్, లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నా. నేను తప్పు చేయలేదు నిబద్ధతతో నిజాయితీతో చెప్తున్నా. ముఖ్యమంత్రికి, సీఎం తనయుడికి చెప్తున్నా. మీడియా సమక్షంలో కల్తీ మద్యం గురించి రాష్ట్ర ప్రజలకు నా నిజాయితి చూపించాను. ఎవరో తెలియని పాపాన్ని నాకు అంటిస్తున్నారు' అని జోగి రమేశ్ మీడియాతో అన్నారు.

# క్యాండెల్ ర్యాలీని నిర్వహించిన పోలీస్ లు

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ క్యాండిల్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ సెంటర్ నుండి ప్రారంభించి కాల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పోలీసు త్యాగాలకు గుర్తుగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నారని అన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పోలీసు త్యాగాలను ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, డీఎస్పీ నరసింహ చారి, రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పట్టణ ఎస్ఐలు శివతేజ, సురేష్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం పౌరులు, యువత పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంలో ప్రజలకు ఇబ్బంది కలగొద్దు

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : సూర్యాపేట పట్టణంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో పనులు చేయాలని మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు కో -ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణంలో ఇప్పటి వరకు త్రొవ్వి పెట్టిన ప్రాంతాలలో గ్రావెల్ డస్ట్ పోసి లెవెలింగ్ చేయాలని ఇక ముందు అండర్ గ్రౌండ్ కొరకు రోడ్డు మధ్యలో త్రొవ్వే టప్పుడు మంచి నీటి పైపు లైన్ డ్యామేజ్ కాకుండా ఏజెన్సీ వారు కో ఆర్డినేషన్ చేసుకోవాలి అన్నారు. ఇప్పటి వరకు డ్యామేజ్ చేసిన నీటి సరఫరా పైపు లైన్ ,జంక్షన్ పనులను, మ్యాన్ వల్ పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు. పట్టణ ప్రజలు అండర్ గ్రౌండ్ నిర్మాణము పనికి సహకరించి త్వరత గతిన పనులను పూర్తి చేయాలి అన్నారు,అదే విధంగా పట్టణంలో నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాన్క్ ల నిర్మాణం, పైపు లైన్ పనులను పూర్తి చేయాలి అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ ఇఇ యమ్.కిరణ్ ,డి.ఇ లు సత్యారావు, రమాదేవి, ఏ .ఇ లు బండి అనిల్, తిరుమలయ్య, ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్ , రంజిత్ , సయ్యద్ సమ్మి ఏజెన్సీ సిబ్బంది శివ,అనిల్ కుమార్ ,జీవన్ మున్సిపల్ లైన్ మెన్ లు పాల్గొన్నారు



# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

## నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి: ఇంచార్జి కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025– 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

## విధులకు గైర్హాజరైన ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ

## ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది విలేకరి, అక్టోబర్ 27 : సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం లోని సారెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇక్కడ సారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రేయస్ అయ్యర్ పక్కటెములకు గాయం

సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్ అలెక్స్ కేరీ షాట్ ఆడగా అది మిస్‌టైమింగ్ కావడంతో బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి బ్యాక్‌కి పరిగెత్తిన శ్రేయాస్ అయ్యర్.. డైవ్ చేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే సమయంలో శ్రేయాస్ బలంగా నేలను గుద్దుకోవడంతో.. అతడి పక్కటెముకలకు గాయమైంది. ఫిజియో వచ్చి చూడగా.. శ్రేయాస్ తీవ్రమైన నొప్పితో బాధపడుతుండడంతో గ్రౌండ్ నుండి వెళ్లిపోయాడు.ఇక వెంటనే బీసీసీఐ వైద్య బృందం శ్రేయాస్‌ను సిడ్నీలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన వైద్య పరీక్షల్లో.. శ్రేయాస్‌కి అంతర్గత రక్తస్రావం అవుతున్నట్లు రిపోర్టులో వచ్చింది. దీంతో అతన్ని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు పీటీఐ తెలిపింది. ఓ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయాస్ అయ్యర్ పక్కటెముకల్లో గాయమైంది. రిపోర్టుల్లో అతడికి రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం 2 నుంచి 7 రోజుల పాటు అతడు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటాడు. రక్తస్రావం ఆగి, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు తీసుకుంటారన్నాడు. మరో బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయస్ అయ్యర్ గాయపడిన వెంటనే టీమ్ డాక్టర్, ఫిజియో ఎలాంటి అవకాశాలను తీసుకోలేదు. వెంటనే అతడిని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. లేకపోతే అతడికి ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. శ్రేయస్ అయ్యర్ ఎంతో దృఢమైన వ్యక్తి.. అతడు త్వరగా కోలుకుని వస్తాడని చెప్పాడు. నిజానికి శ్రేయాస్ అయ్యర్ మూడు వారాల్లో కోలుకుంటాడని మొదట వార్తలు వచ్చాయి. ఇప్పుడు అంతర్గత రక్తస్రావం జరుగుతుండడంతో అతడు కోలుకునేందుకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అతడు చాలా కాలం పాటు ఆటకు దూరం అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో శ్రేయాస్ అయ్యర్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు.

# ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత్ సన్నద్ధం

**సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి..**

**సిరీస్ కు అందుబాటులోకి జస్ప్రీత్ బుమ్రా**



భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇటీవల జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలి 2 వన్డేల్లో కంగారూలు నెగ్గగా, మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 29 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. టీ20 సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభమవుతాయి. అదే సమయంలో మధ్యాహ్నం 1:15 గంటలకు అన్ని మ్యాచ్‌ల టాస్ వేస్తారు. ఇటీవల జరిగిన వన్డే సిరీస్ మ్యాచ్‌లు ఉదయం 9:00 గంటలకు మొదలయ్యేవి. టీ20 సిరీస్‌లో ఇండియా జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జట్టులో కీలకమైన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సిరీస్ కు అందుబాటులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, సంజు శాంసన్, వరుణ్ చక్రవర్తి వంటి స్టార్ ఆటగాళ్లు టీ20 జట్టులో భాగం కానున్నారు. అయితే, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకోని కారణంగా టీ20 సిరీస్‌కు అందుబాటులో లేడు. వన్డే సిరీస్‌లాగే టీ20 సిరీస్‌లోనూ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా మిచెల్ మార్ష్ వ్యవహరించనున్నాడు. అయితే తొలి రెండు టీ20 మ్యాచ్‌లకు ఆసీస్ జట్టును ప్రత్యేకంగా ప్రకటించారు. ఆ తర్వాత మూడో టీ20కి వేరే జట్టును, నాల్గవ, ఐదవ టీ20లకు వేరే జట్టును ప్రకటించారు. ఇందులో జోష్ ఇంగ్లిష్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్ అందుబాటులోకి వచ్చారు. అలాగే ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్ కూడా టీ20 జట్టులో ఆడనున్నారు. అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరగనున్న మ్యాచ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుండగా.. గబ్బా వేదికగా చివరి టీ20 షెడ్యూల్ చేశారు. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, టీ20 సిరీస్ లో ఎలాగైనా నెగ్గాలని భావిస్తోంది.

తొలి టీ20 - అక్టోబర్ 29 - కాన్‌బెర్రా - భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

రెండవ టీ20 - అక్టోబర్ 31 - మెల్‌బోర్న్ - భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

మూడవ టీ20 - నవంబర్ 2 - హోబార్ట్ - భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

నాల్గవ టీ20 - నవంబర్ 6 - గోల్డ్ కోస్ట్ - భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

ఐదవ టీ20 - నవంబర్ 8 - గబ్బా - భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు



## బాలీవుడ్ క్రమశిక్షణా రాహిత్యంపై పంచ్

ఒకరిని పొగడటం అంటే ఇంకొకరిని తిట్టడం కాదు! కానీ ఇక్కడ శ్రుతిహాసన్ దక్షిణాది చిత్రసీమ గురించి ప్రశంసలు కురిపించిన తీరు కచ్చితంగా హిందీ చిత్రసీమతో పోలికలు, లోపాలను బహిర్గతం చేసింది. దక్షిణాది పరిశ్రమలో ప్రతిదీ క్రమశిక్షణతో నడిపిస్తారు. ఇక్కడ సంస్కృతి సాంప్రదాయం గొప్పవి. కొబ్బరి కాయ కొట్టి, పూజలు పునస్కారాలతో సినిమాల ప్రారంభోత్సవాలు ఘనంగా చేస్తారు. సాంప్రదాయాలు ఆచారాలను నమ్ముతారు. ఇక్కడ వినయం గౌరవంలో తగ్గరు. సెట్లో నియమాలను అందరూ పాటిస్తారని హిందీ పరిశ్రమలో ఇలాంటివి చూడలేదు అని తెలిపారు. నిజానికి కొంత కాలంగా హిందీ చిత్రసీమలో క్రమశిక్షణా రాహిత్యం గురించి చాలా చర్చ సాగుతోంది. స్టార్లకు ఇష్టానుసారం ఆలస్యంగా సెట్స్ కి వచ్చే అలవాటు ఉంది. అభినవ్ కశ్యప్ లాంటి దర్శకుడు పదే పదే ఖాన్‌ల త్రయం క్రమశిక్షణా రాహిత్యం గురించి విమర్శిస్తున్నారు. క్వీన్ కంగన రనౌత్ చాలా సందర్భాల్లో ఉత్తరాది అగ్ర హీరోల ఆధిపత్య ధోరణి, మనస్తత్వంపై చాలా చెణుకులే వేసారు. దక్షిణాది పరిశ్రమలో గౌరవం ఇచ్చి పుచ్చుకునే విధానం గురించి, వర్క్ కల్చర్ గురించి ప్రశంసలు కురిపించిన కంగన, ఉత్తరాది స్టార్ల క్రమశిక్షణా రాహిత్యాన్ని దెప్పి పొడిచింది. ఇటీవల అనురాగ్ కశ్యప్ సైతం ఉత్తరాది పరిశ్రమలో క్రమశిక్షణ-సరైన నడవడిక లేకపోవడం వల్ల సౌత్ కి వచ్చేశానని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఇక్కడే నటిస్తూ, దర్శకుడిగాను కొనసాగుతున్నారు. ఇటీవల ఓ సినిమా మేకింగ్ విషయంలో తలమునకలుగా ఉన్నారు కశ్యప్. ప్రేమ.. పని... ఉద్యోగం గురించి నిజాయితీగా మాట్లాడితే సమాజం హర్షించదని కూడా శ్రుతి వ్యాఖ్యానించింది. నిజం మాట్లాడితే ఎదుటివారిని జనం వేలెత్తి చూపిస్తారని పేర్కొంది. తన కాస్మోటిక్ సర్జరీల గురించి నిజాయితీగా బహిరంగంగా మాట్లాడినందుకు జనం ఇలానే ప్రవర్తిస్తారని అంది. బయట ఎవరో ఏదో అనుకుంటారని నన్ను నేను మార్చుకోలేను.. నాలాగే నేను ఉంటాను! అని తెలిపింది.

### గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను

## తిరస్కరించిన వంగా





నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మామూలూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్లు చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మథుడు -2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ క్రియేట్ చేసి ఉండేది.

# ఆనాటి సీన్ ఇప్పటికీ గుర్తుంది

### బాహుబలి నిర్మాణంపై రాజమౌళి

బాహుబలి రెండు పార్టులను కలిపి ఒకే సినిమాగా తీసుకువస్తున్న క్రమంలో ఈ రీ రిలీజ్ సినిమాకు భారీ క్రేజ్ వస్తోంది. రెండు పార్టులను కలవడంతో పాటు కొన్ని కొత్త సీన్లను కూడా యాడ్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మూవీని ప్రమోట్ చేయడానికి రాజమౌళి, ప్రభాస్, రానా రెడీ అయిపోయారు. ఈ ముగ్గురూ కలిసి తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందడి చేశారు. బాహుబలి సమయంలోని చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్ మాట్లాడుతూ.. పదేళ్లు అవుతోంది కదా.. మీకెలా అనిపిస్తోందని అడిగాడు. తనకు ఇప్పటికీ కొన్ని సీన్లు అలాగే మైండ్ లో ఉండిపోయాయని తెలిపాడు జక్కన్న. మరీ ముఖ్యంగా కట్టప్ప బాహుబలిని చంపడానికి కత్తి పట్టుకున్న టైమ్ లో ఇచ్చిన ఎక్స్ ప్రెషన్లు ఇప్పటికీ తన మైండ్ లో ఉండిపోయాయన్నాడు. అలాగే భళ్లాల దేవుడి విగ్రహాన్ని పైకి లేపే సమయంలో చేతులు వణికాయంటూ ప్రభాస్ గుర్తు చేసుకున్నాడు. ఇక ప్రభాస్ సభలో తల నరికే సీన్ గురించి కూడా మాట్లాడుకున్నారు. ఆ సీన్ మూడో రోజు ప్రభాస్ తల నరుకుతాడని రానా గుర్తు చేశాడు. అవును అది ఆ సీన్ లో చాలా బాగుంటుంది అన్నాడు రాజమౌళి. అవును అది మాట్లాడుకోవడానికి బాగుంది కానీ అంటూ ప్రభాస్ అన్నాడు. అంతకు మించి ప్రోమోలో చూపించలేదు. ముగ్గురూ ఇందులో సరదాగా మాట్లాడుకున్నారు. ఈ ఇంటర్వ్యూ బ్లాస్ట్ కావడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో సందడి చేశారు. షూటింగ్ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ కీలక సన్నివేశం గురించి రాజమౌళి ప్రస్తావించగా.. 'ఇప్పుడు బాగానే ఉంది. కానీ, అప్పుడు..' అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. తాజాగా ప్రోమో విడుదలైంది. పూర్తి వీడియో త్వరలోనే రిలీజ్ కానుంది.




EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, **BINGI SATHAIAH** YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519